# రివిజన్ టెస్ట్ - I (2017-2018)

## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - I

(పాఠ్యాంశాలు:- 1 నుండి 6 వరకు)

మార్కులు: 25

---

**I. అవగాహన - ప్రతిస్పందన** **1x4=4 మా**

1. ఈ కింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థం రాయండి.

వడిగొని ఱేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్ప బు
ప్పొడి దలమెక్కి తేనియలు పొంగి తరంగలుగా జెలంగి పై
బడు నెలదేటిదాటులకు బందువులై నవసౌరభంబు లు
గ్గడువుగ నుల్ల సిల్లె ఘనకైరవషండము నిండువెన్నెలన్

లేదా

చిక్కనిపాలపై మిసిమి జెందిన మీగడ పంచదారతో
మెక్కిన భంగి నీ విమల మేచకరూప సుధారసంబు నా
మక్కువ పళ్ళెరంబున సమాహిత దాస్యమనేటి దోయిటన్
దక్కె నటంచు జుర్రెదను దాశరథీ కరుణాపయోనిధీ !

2. ఈ క్రింది వాటిలో ఒక పద్యాన్ని పాదభంగము లేకుండా పూరించి భావము రాయండి **1x4=4 మా**

మా సర్దారుడు................................. దాల్మి సారింపుమీ !

లేదా

పట్టుగ నీశ్వరుడు.............................. దయాపయోనిధీ !

ఈ కింది పరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి **4x1/2=2 మా**

చంద్రగుప్త మౌర్యుని పరిపాలనాకాలంలో ఆంధ్రప్రాంతాన్ని సందర్శించిన గ్రీకు రాయబారి మెగస్తనీసు (క్రీ.పూ. 302) రాసిన 'ఇండికా' గ్రంథంలో ఆంధ్రులకు ప్రాకారాలున్న ముప్పై నగరాలున్నట్లు పేర్కొన్నాడు. వాటిలో ధాన్యకటకం కూడా ఒకటని చరిత్రకారులు భావిస్తున్నారు. బుద్ధుని జాతక కథలలో ప్రస్తావనకు వచ్చే 'ఆంధ్రనగరి' కూడా ధాన్యకటకమే. అశోకునికి పూర్వమే ధాన్యకటకంలో బౌద్ధస్తూపమున్నట్లు తెలుస్తోంది.

**ప్రశ్నలు:**

3. ఆంధ్రప్రాంతాన్ని సందర్శించిన గ్రీకు రాయబారి ఎవరు?
4. 'ధాన్యకటకము'నకు గల మరొక పేరేమి?
5. పై గద్యభాగం ఏ పాఠ్యాంశంలోనిది ?
6. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి ?

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత**

ఈ కింది లఘు ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి **2x2=4 మా**

7. 'కాటుక గ్రుక్కినట్టి కరవటంబన జగదండఖండ మమరె' అన్న ఎత్తుగడ గురించి రాయండి?
8. "కాలం చాలా విలువైంది" ఎందుకు?

ఈ కింది వాటిలో ప్రతి విభాగం నుండి ఒక ప్రశ్నకు 8 లేక 10 వాక్యాల్లో జవాబు రాయండి

9. సజ్జన లక్షణాలు పేర్కొనండి **2x3=6 మా**

లేదా

మాతృ భావన పాఠ్యాంశం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

10. "పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నవి" దీన్ని వివరిస్తూ రాయండి.

లేదా

మంథరుని మాటలను మీరు సమర్థిస్తారా? ఎందుకు ?

## పార్ట్ - బి

**III. భాషాంశాలు (పదజాలం మరియు వ్యాకరణాంశాలు) 10x1/2=5 మా**

గీత గీతన పదానికి సరియైన సమాధానాన్ని బ్రాకెట్లో గుర్తించండి.

1. మానవునకు ఔద్ధత్యము పనికిరాదు. (గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి) (   )

   (ఎ). పాదము (బి). గర్వము (సి). సంతోషము (డి). ఔదార్యం

2. దేశ భాషలందు తెలుగు లెస్స (గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి) (   )

   (ఎ). అనృతం, దు:ఖం (బి). మ్రోగు, శ్రేష్ఠం (సి). ఇల్లు, యుక్తం (డి). బాగు, యుక్తం

3. పూర్వం పావురాల ద్వారా లేఖలు పంపేవారు. (గీత గీసిన పదానికి పర్యాయ పదాలు గుర్తించండి) (   )

   (ఎ). ఉత్తరం, జాబు (బి). ఊరు, గ్రామం (సి). టెలిగ్రాం, టెలిపోను (డి). గుంపు, సమూహం

4. స్వభావం చేత ఐశ్వర్యం కలవాడు – అనే వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని గుర్తించండి. (   )

   (ఎ). ఈశ్వరుడు (బి). విష్ణువు (సి). బ్రహ్మ (డి). ఇంద్రుడు

5. గృహమునకు వికృతి పదాన్ని గుర్తించండి. (   )

   (ఎ). ఇల్లు (బి). గుహ (సి). గీము (డి). రాగము

6. విసర్గ సంధికి ఉదాహరణను గుర్తించండి (   )

   (ఎ). రసైక (బి). గుణోన్నతుడు (సి). బాణాసురుడు (డి). మనోరథం

7. 'వయస్సు చేత వృద్ధుడు' – ఇది ఏ సమాసం ? (   )

   (ఎ). పంచమీ (బి). షష్ఠీ (సి). సప్తమీ (డి). తృతీయ

8. తేటగీతి పద్యపాదంలో ఎన్ని గణాలుంటాయి. (   )

   (ఎ). 5 (బి). 6 (సి). 8 (డి). 7

9. మకరంద బిందు బృంద రసస్యందన మందిరమగు మాతృభాషయే – ఇందలి అలంకారాన్ని గుర్తించండి

   (ఎ). అంత్యానుప్రాసం (బి). వృత్త్యనుప్రాసం (సి). లాటానుప్రాసం (డి). యమకం (   )

10. పరహితం కోరాలి – గీత గీసిన పదానికి విగ్రహ వాక్యం గుర్తించండి. (   )

   (ఎ). పరుల కొరకు హితం (బి). పరుల యందు హితం

   (సి). పరుల చేత హితం (డి). పరుల వలన హితం